


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 01 మే 2025 : పేజీలు 8





# కొప్పర్తిపై కేంద్రం.. దూకుడు!



- కేంద్ర సంస్థ నిక్‌డిక్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం తాజా ఒప్పందం
- మొదటి దశలో రూ.1,264.44 కోట్ల పెట్టుబడికి కేంద్రం నిర్ణయం
- ఏపీఐఐసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.392 కోట్ల పెట్టుబడి
- మాస్టర్ ప్లాన్, ఫీజుబులిటీ, డీపీఆర్‌ల కోసం త్వరలో టెండర్లు
- ప్రపంచస్థాయి మౌలిక వసతులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కొప్పర్తి పారిశ్రామిక వాడ అభివృద్ధిపై కేంద్రం ఫోకస్ పెంచింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రోగ్రాం కింద.. మౌలిక సదుపాయాల కోసం మొదటి దశలో రూ.1,264.44 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో ఏపీఐఐసీ ద్వారా రూ.392 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనుంది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)- రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ, ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్, పారిశ్రామిక సంస్థల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం మాస్టర్ ప్లాన్లు, ఫీజబులిటీ రిపోర్టులు, వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్టుల తయారీకి టెండర్లు పిలిచేందుకు కసరత్తు మొదలైంది. ఈ ప్రాజెక్టుల అమలు కోసం నిక్‌డిక్ట్, ఏపీఐఐసీ.. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐసీ డీసీ) పేరిట జాయింట్ వెంచర్ సంస్థను ఏర్పాటు చేశాయి. డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచేందుకు ఏపీఐఐసీ సన్నాహాలు చేస్తోంది. 2లో

## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే పుత్తా చైతన్య ప్రత్యేక చొరవ



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొప్పర్తి పారిశ్రామిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రంతో పలు సందర్భాల్లో చర్చించి, ఒప్పించడంతో పారిశ్రామికంగా కొప్పర్తిని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విశాఖ- చెన్నై కారిడార్‌లో భాగంగా కొప్పర్తిని మెగా ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతోంది. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కొప్పర్తి అభివృద్ధిపై పలు దఫాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో చర్చించారు. జిల్లా నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కొప్పర్తిపై పెట్టుకున్న ఆశలు, ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి గురించి వారికి ఎమ్మెల్యే వివరించారు. ఫలితంగా సీఎం చొరవతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)- రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది.

## రిమ్స్‌కు యూసీఐఎల్ రూ.53.67ల చెక్కును కలెక్టర్‌కు అందజేసిన ప్రదినిధులు



వార్త 3పేజీలో

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అభినందనీయం



వార్త 2పేజీలో

## 2న ప్రధాని రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలి!



## జిల్లా అభివృద్ధి పురోగతి భేష్!

- జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్
- అతిపెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా కొప్పర్తి ఈఎంసీ

2లో




## వేంపల్లెలో గాలి, వాన బీభత్సం



వేంపల్లె, మేజర్‌న్యూస్:

వేంపల్లెలో ఒక్క సారిగా గాలి, వాన బీభత్సం చేయడంతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. బుధ వారం రాత్రి ఒక సారిగా మేఘాలు కమ్ముకొని వర్షం కురవడం జరిగింది. దానికి తోడు గాలి కూడ భారీ గా వీచడంతో దుకాణాలపై ఉన్న రేకులు ఎగిరి పడా డ్డయి. అలాగే మామిడి చెట్లుకు ..మిగతా 2పేజీలో

## గరుడ వాహన సేవలో.. లక్ష్మీ చెన్నకేశవుడు

- అంబరాన్ని అంటిన బ్రహ్మోత్సవాలు
- ప్రారంభమైన బండలాగుడు పోటీలు



వల్లూరు మేజర్‌న్యూస్ :

బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం గరుడ సేవ పుష్పగిరి పుణ్యక్షేత్రంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది గరుడ వాహనంపై లక్ష్మీ చెన్నకేశవ స్వామి నంది వాహనంపై శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి గ్రామోత్సవం ఆలయ మాడవీధుల్లో ఘనంగా సాగింది అర్ధరాత్రి వరకు గరుడ సేవను నిర్వహించారుఉత్సవ మూర్తుల ఊరేగింపు ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు కదలిరాగా వేళతాళాలు దేవస్థానం పరివారం వెంట రాగా ఎంతో సందడిగా స్వామి వార్లవాహన సేవలు జరిగాయి బ్రహ్మోత్సవాల్లో యధావిధిగా జరగవలసిన పూజా కార్యక్రమాలను అర్చకులు కొనసాగించారు వైద్యనాథేశ్వరునికి అక్షయ తృతీయ సందర్భంగా బ్రాహ్మి ముహూర్తంలో లఘున్యాస ..మిగతా 2పేజీలో

# కొప్పర్తిపై కేంద్రం దూకుడు!

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అభినందనీయం

పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

**కడప క్రైమ్ – మేజర్ న్యూస్:** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏప్రిల్ నెలాఖరున పదవీ విరమణ పొందిన ఎం.పర్వీన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్–155 (చిన్నచౌకు పి.ఎస్), ఎస్. జయశంకర్, ఏ.ఎస్.ఐ (ఎస్.సి, ఎస్టీ సెల్ కడప), ఎస్.శ్రీనివాసులు, ఎస్.ఐ (డి.ఎస్.బి, కడప)లను ఎస్పీ శాలువాకప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటి వరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్.సుధాకర్, ఎ.ఆర్ డి.ఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆర్.ఐ వీరేష్, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి పురోగతి భేష్



**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్**

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశాజనకంగా, చురుగ్గా సాగుతుండడం హర్షణీయం అని జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్, ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్ లతో కలిసి జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ రానున్న 10 సంవత్సరాల్లో అతిపెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్ గా అభివృద్ధి చెందుతుందని, అందుకు తగ్గ అన్ని రకాల వనరులు మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ క్లస్టర్ లో సిసి కెమెరాలు, ఎలెక్ట్రిక్ స్మార్ట్ మీటర్స్, టెలికాం కేబుల్స్ తోపాటు టెలివిజన్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన కంపెనీలతో మాట్లాడి డిపిఆర్ లను కూడా సిద్ధం చేయాలని సంబందిత జిల్లా అధికారులకు సూచించారు. స్టార్ట్ అప్ కడప ఇంప్లిమెంటేషన్ లో భాగంగా జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో స్టార్ట్ అప్ సెంటర్ (ఎంటర్ ప్రెన్యూర్షిప్ సెంటర్) భవన నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని.. ఈ నిర్మాణం పూర్తయితే.. నూతన పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల నైపుణ్యాలను సమకూర్చి జిల్లా ఆర్థిక పురోగతికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా.. అన్ని రంగాల్లో జిల్లా ఆర్థిక పురోగతిపై సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా ప్రత్యేక అధికారి సౌరబ్ గౌర్ సమీక్షించారు. సంబంధిత అంశాల్లో సలహాలు, సూచనలు అందించి భవిష్యత్తులో జిల్లా ఆర్థిక ప్రగతిని మూడు రెట్లు పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**జిల్లా అభివృద్ధిపై వివరించిన కలెక్టర్..**

అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ప్రాథమిక రంగాలతో పాటు.. రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాల ప్రణాళికలను పిపిటి ద్వారా క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రధానంగా జిల్లా ముఖచిత్రంతో పాటు.. స్వర్ణాంధ్ర –2047, డిఆర్డీఏ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్, డ్వామా– పీఎంకేఎస్ వై 2.0, ఎపిఐఐసి, జిల్లా పరిశ్రమల కేంద్రం, వ్యవసాయం, ఉద్యాన.పంటల సాగు తదితర అనుబంధ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ప్రాథమిక రంగాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కడప బ్యూరో – మేజర్న్యూస్**

విశాఖ– చెన్నై పారిశ్రామి కారిడార్ పరిధిలోని కడప కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక వసతుల కల్పనకు వేగంగా అడుగులేస్తోంది. తాజాగా నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)– రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. మొదటి దశలో రూ.1,264.44 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో ఏపీఐఐసీ ద్వారా రూ.392 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనుంది. దీనికి సంబంధించి డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్, మౌళిక వసతుల కోసం త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 2,596 ఎకరాల్లో ఏర్పాటు కానున్న కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ కోసం రూ.2,137 కోట్ల వ్యయం చేయడంతో పాటు రూ.8,860 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ గతంలోనే ప్రకటించారు. దీనికి సంబంధించి కొప్పర్తిని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఎన్ఐసీడీసీ)కు బదలాయించారు. ఆ మేరకు అవసరమైన రూ. 872.07 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవ సరమైన రూ. 65.40 కోట్ల పన్ను మినహాయింపు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. తాజాగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)– రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో పనులు వేగం పుంజుకోనున్నాయి. త్వరలోనే మౌలిక వసతులకు సంబంధించి డిజైన్లు ఖరారు చేసి టెండర్లు పిలిచే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి దశలో రూ.1,264.44 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ పార్కు కోసం కేటాయించిన భూములతో కలిపి రూ.2,136.51 కోట్లతో ప్రాజెక్టును అధికారులు రూపొందించారు. భూములకు నిర్దేశించిన ధర రూ.872 కోట్లు పోను.. మిగిలిన రూ.392 కోట్లను రుణంగా తీసుకుని ఏపీఐఐసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి పెట్టనుంది. కొప్పర్తిలో సుమారు 5,760 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీసీఐసీలో అభివృద్ధి చేసే ప్రాంతం పోను మిగిలిన 3,164 ఎకరాల్లో పార్కు అభివృద్ధికి అయ్యే ఖర్చును తానే భరించనుంది.నిన్నటివరకు ఏపీఐఐసీ పరిధిలో నడుస్తున్న కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ క్రిందికి చేరింది.

**కొప్పర్తిలో ప్రపంచస్థాయి మౌలిక వసతులు..**

దీంతో 2595.40 ఎకరాల భూములు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ కు బదిలీ అయ్యాయి. దీనికి సంబంధించి రూ. 872.07 కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం గతంలోనే విడుదల చేసింది. ఈ భూములు బదలాయింపుకు అయ్యే రూ.65.40 కోట్ల స్టాంప్ డ్యూటీని రాష్ట్ర ప్రభుత్వం మినహాయించింది. కొప్పర్తి లోని ఏపీఐసీసీ భూములు బదలాయింపు కోసం స్టాంప్ డ్యూటీ కింద రూ. 43.60 కోట్లు, రిజిస్ట్రేషన్ రుసుముల కోసం రూ. 8.72 కోట్లు, ట్రాన్స్ఫర్ డ్యూటీ కింద మరో రూ. 13.08 కోట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన ఈ మొత్తం రూ. 65.40 కోట్లను చెల్లించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ భూములు బదలాయింపు జరిగింది. దీంతో కేంద్రం వెంటనే రంగంలోకి దిగి రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్) ఒప్పందం చేసుకుంది. దీంతో కొప్పర్తిలో పనులు ప్రారంభం కానున్నాయి. మాస్టర్ ప్లాన్లు, ఫీజబులిటీ రిపోర్టులు, డీపీఆర్‌ల తయారీకి టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. కొప్పర్తిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ, ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్, పారిశ్రామిక సంస్థల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే చైతన్య ప్రత్యేక చొరవ**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొప్పర్తి పారిశ్రామిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రంతో పలు సందర్భాల్లో చర్చించి, ఒప్పించడంతో పారిశ్రామికంగా కొప్పర్తిని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విశాఖ– చెన్నై కారిడార్ లో భాగంగా కొప్పర్తిని మెగా ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతోంది. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కొప్పర్తి అభివృద్ధిపై పలు దఫాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో చర్చించారు. జిల్లా నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కొప్పర్తిపై పెట్టుకున్న ఆశలు, ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి గురించి వారికి ఎమ్మెల్యే వివరించారు. దశాబ్దాలుగా వెనుకబడిపోతున్న కమలాపురం నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కొప్పర్తి పారిశ్రామిక అభివృద్ధి చాలా కీలకమని సీఎంకు, మంత్రి లోకేష్‌కు పలు సందర్భాల్లో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నివేదిస్తూ వచ్చారు. ఫలితంగా సీఎం చొరవతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)– రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. మొదటి దశలో రూ.1,264.44 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో ఏపీఐఐసీ ద్వారా రూ.392 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనుంది. దీనికి సంబంధించి డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్, మౌలిక వసతుల కోసం త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో నిత్యం చర్చిస్తూ నియోజక వర్గాన్ని పారిశ్రామికాభివృద్ధి వైపు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిపై ప్రశంసలు కురుస్తున్నాయి.

## వేంపల్లెలో గాలి, వాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న మామిడి కాయలు కూడ గాలికి రాలి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు అరటి తోటలు సాగు చేసిన రైతులు ఎక్కడ చెట్లు నెలవారుతాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సారిగా ఒక వైపు గాలితో కూడిన వాన మరో వైపు పిడుగులు పడే విధంగా మెరుపులు రావడంతో ప్రజలు అందరూ ఉలిక్కిపడ్డాడు. ప్రధాన రహదారుల్లో రాకపోకలు ఒక్క సారిగా స్తంభించి పోయాయి. వేడి నుండి కొద్దిగా ఉపసమనం ఉన్నప్పటికీ మరో పక్క ఎక్కడ ఏమి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందారు.

## గొర్రెల పెంపకంలో లాభాలను గడించాలి

**గొర్రెల ఫారం ను ప్రారంభించిన ఎంపీ**



**పులివెందుల, మేజర్న్యూస్ :** గొర్రెల పెంపకంలో లాభాలను గడించాలి అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎలిప్యాడ్ సమీపంలో మున్సిపల్ చైర్మన్ ఏర్పాటుచేసిన గొర్రెల పెంపకం ఫారం ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గొర్రెల ఫారం ఏర్పాటు చేసేందుకు సబ్సిడీ లోన్ వివరాలు, నాటు కోళ్ల ఫారం గురించి వారు అడిగి తెలుసుకున్నారు. గొర్రెల, నాటు కోళ్ల ఫారం ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్,కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహన సేవలో.. లక్ష్మీ చెన్నకేశవుడు

(మొదటి పేజీ తరువాయి)



పూర్వక పంచ రుద్రాభిషేకం చందనంతో ముఖావళి అలంకారం నిర్వహించారు గరుడ సేవను పురస్కరించుకొని పుష్పగిరిలో పెడ్ లైట్స్ తో రాత్రి ఓల్డ్ కేటగిరి వృషభరాజముల బండు లాగుడు పోటీలను నిర్వహించారు, ఈ పోటీలను వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు వచ్చే ఏడాది పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో జరిగే వృషభరాజముల బండలాగుడు పోటీలకు నలిపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎర్రమాచు రామసుబ్బారెడ్డి ప్రథమ బహుమతిగా రూ100,116, అక్షింతల ఓబాయపల్లి గ్రామానికి చెందిన మామిళ్ల సుబ్బారెడ్డి రూ25,000 అందజేస్తామని కమిటీ వారికి తెలిపారు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు, ఎంతో సందడిగా ఈ పోటీలు జరుగుతున్నాయి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..



# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)కు యూసీఐఎల్ విరాళం

**ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ53.67 లక్షల చెక్ అందజేత**

**సంస్థ ప్రతినిధులను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప, మేజర్‌న్యూస్ :** యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాలు కల్పన, పరికరాల కొనుగోలు కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద రూ. 53.67 లక్షల విరాళ చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐఎల్) డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్ (మిల్) సుమన్ సర్కార్ యు.సి.ఐ.ఎల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన నిధులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్‌లో ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, ఓబీజీ గైనిక్ ఇఎన్టి, రేడియాలజీ అనిస్థిసియా డిపార్ట్మెంట్స్‌లలో పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చెక్కు అందజేసిన వారిలో యూసీఐఎల్ సిఎస్ఆర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జియాలజిస్ట్ సురేంద్ర విజయ్ కుమార్, మేనేజర్ పీకే నాయక్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# వైభవంగా బసవ జయంతి వేడుకలు

**గ్రామోత్సవంలో కోలాట ప్రదర్శన**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఉమా మహేశ్వరస్వామి ఆలయం(బసవన్న కట్ట)లో బుధవారం 892వ బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురు జంగమ వీరశైవ లింగాయతి సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. రెడ్డి విశ్వనాథం, ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా తయారు చేయించిన రూ.1.25 లక్షల విలువ చేసే బసవేశ్వరస్వామి పంచలోహ విగ్రహాన్ని చేయించారు. ఈ సందర్భంగా వారు తమ ఇంటి వద్ద నుంచి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి ఆలయంలో కొలువుతీర్చారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక వాహనంలో బసవేశ్వరుడిని ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామోత్సవం వెంబడి వీరశైవ లింగాయతి మహిళలు కలశాలు పట్టుకుని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు హరహర మహదేవ శంభో శంకర, జై బసవేశ్వర నామస్మరణలతో ముందుకు సాగారు. ఈ గ్రామోత్సవంలో కొత్తపల్లె పవన్ బృందంచే కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికాల వీరి, మెయిన్ బజార్, పూలంగళ్ల సర్కిల్, ముత్యాల వారి వీధి. గాడిచర్ల వారి వీధుల మీదుగా గ్రామోత్సవం నిర్వహించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1986 -1991 సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వంకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులైన మనోహర్ రెడ్డి, ప్రసాదు, రమాదేవి, శివ ప్రభాకర్ రెడ్డి, మహబూబ్ సాహెబ్‌లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు మాట్లాడుతూ 36 సంవత్సరాల తర్వాత ఇక్కడ కలుసుకోవడం అందరి అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు 50 కుర్చీలు, 27 వేల రూపాయలను ఇచ్చిన వీరందరికీ పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందించడం జరిగింది.

# నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దాం

**మున్సిపల్ చైర్మన్ మార్పురి మేరీ**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రతి కౌన్సిలర్ కలిసి పనిచేసే నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని నగర పంచాయతీ చైర్ పర్సన్ మార్పురి మేరి తెలిపారు. బుధవారం నగర పంచాయతీ వారి సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు చైర్ పర్సన్ మార్పురి మేరి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అజెండాను కౌన్సిలర్ కు చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మేరీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కమలాపురం నగర పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అందుకు అనుగుణంగా నిధులను కూడా తెప్పిస్తున్నారని కావున ప్రతి కౌన్సిలర్ నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు . గత వారంలో నగర పంచాయతీ పరిధిలో 1.30 కోట్లతో స్థానిక శాసనసభ్యులైన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కూడా చేశారన్నారు పంచాయతీ పరిధిలో సిసి రోడ్లు తాగునీటి సమస్య లేకుండా చూడాలని అదేవిధంగా పారిశుధ్యం పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అందుకోసం కౌన్సిలర్లు మరియు పట్టణ ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆమె తెలిపారు . అజెండాలోని పలు అంశాలపై కౌన్సిలర్లు చర్చించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆస్తి పన్ను బకాయి వసూళ్లు కార్యక్రమంలో తమ వంతు పూర్తి సహకారాన్ని అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్, మహమ్మద్ సాదిక్ కో-ఆప్షన్ సభ్యులు, వార్డ్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొనారు.

# రెండవ సారి సర్పంచ్ హామీతో పారిశుద్ధ కార్మికుల సమ్మె విరమణ



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** వేంపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు తమకు 5 నెలల నుండి జీతాలు ఇవ్వలేదని సమ్మెకు పిలుపునిచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ ఈవో అవినీతి ఆరోపణల కారణంగా 2 నెలల క్రితం సస్పెండ్ అయ్యారు. దీంతో పారిశుధ్య కార్మికులకు 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒకసారి కార్మికులందరూ జీతాలు వెంటనే చెల్లించాలని ధర్నా చేపట్టగా సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు వారితో మాట్లాడి తొందరగా జీతాలు వచ్చేలా చూస్తానని చెప్పి ధర్నాను విరమింపజేశారు. ఇంతవరకు ఇక్కడకు నూతన ఈవో రాకపోవడంతో కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కార్మికులు ఏకమై పంచాయితీ కార్యాలయం లో సమ్మెకు పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మరొకసారి వారితో చర్చలు జరిపారు. నూతన ఈవో 2, 3 రోజుల్లో రానున్నారని వచ్చిన వెంటనే మీకందరికి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో పంచాయతీ కార్మికులు సమ్మెను మరొకసారి విరమింపజేశారు.

# నేడు పింఛన్ల పంపిణీ ఎంపీడీవో మహబూబ్ బి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను నేడు పింఛన్లు ఉదయం 6:30 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారాపంపిణీ చేయనన్నట్లు మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బి తెలిపారు మొత్తం పింఛన్లు4763 మంది ఉన్నారని వారికి రూ 21168000/రూపాయలు డబ్బులు మండలానికి మంజూరు అయిందని ఆమె తెలియజేశారు. కావున మండలంలోని వికలాంగులు వితంతువులు వృద్ధులు తదితర అంగవైకల్యం కలిగిన వారు తీసుకోవాలని తెలిపారు

# కలెక్టర్‌ను కలిసిన కడప ఎంపీ



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలో ఈవో లేకపోవ డంతో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థలు అధ్వానంగా తయారయ్యాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వేంపల్లి జెడ్పిటిసి ఏం.రవికుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్‌కు తెలిపారు. బుధవారం కడప జిల్లా కలెక్టరేట్లో ఆయనను కలిసి మాట్లాడారు. గత రెండు నెలలుగా గ్రామపంచాయతీలో ఈవో లేకపోవడంతో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలతో నిండిపోయి ఉన్నాయని చెప్పారు. తొందరగా ఈఓను నియమించాలని కోరారు. అంతేకా కుండా అక్కడ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, సచివాలయ ఉద్యోగు లకు ఐదు నెలలుగా జీతాలు అందలేదని తెలిపారు. అలాగే త్రాగునీటికి రెండు మోటర్లు కావాలని కోరారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ మూడు రోజులపాటు వేంపల్లి గ్రామ పంచాయతీలో డిపిఓ రాజ్యలక్ష్మిని పర్యటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థలను చక్కదిద్దాలని ఆదేశించారు. వేంపల్లి గ్రామ పంచాయతీకి చిట్వేలు ఈవో రామసుబ్బారెడ్డిని నియమించామని ఆయన అక్కడ రిలీవ్ కావడం జరిగిందని చెప్పారు. రెండు రోజుల్లో వేంపల్లి గ్రామ పంచాయతీలో బాధ్యతలు చేపడతారని చెప్పారు. వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పై అవాకులు చవాకులు పేల్చడం సరికాదు

**బీజేపీ, జనసేన పుట్టక ముందే కాంగ్రెస్ పార్టీ 3 సార్లు యుద్ధం చేసి పాకిస్తాన్ పై గెలిచింది : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పాకిస్థాన్ పై ప్రేమ వుంటే కాంగ్రెస్ నాయకులు పాకిస్థాన్ వెళ్లిపోవచ్చు అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం, అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ బిజెపి పుట్టక ముందే, జనసేన పుట్టక ముందే, కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ తో 3 సార్లు యుద్ధం చేసి గెలిచిందని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ముగ్గురు కాంగ్రెస్ అగ్ర నాయకులు 1948 లో మహాత్మా గాంధీ,1984 లో ఇందిరా గాంధీ,1991 లో రాజీవ్ గాంధీ ఆత్మ బలిదానం చేశారని తెలిపారు. అటువంటి కాంగ్రెస్ పార్టీ పవన్ కళ్యాణ్ వద్ద దేశ భక్తి పాఠాలు నేర్చుకోవల్సిన దుస్థితిలో లేదన్నారు. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరూ సమర్ధించాలి అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జైపూర్ లో 28 వ తేదీన బహిరంగ సభలో చెప్పారని అన్నారు. ఉగ్రవాదాన్ని సమైక్యంగా ఎదుర్కోవాలని, కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకున్నా మద్ధతిస్తామని, భారతీయులందరూ ఏకం కావాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ అన్నారని , ఇవేమీ తెలుసుకోకుండా పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పై అవాకులు చవాకులు పేలడం శోచనీయమన్నారు. పవన్ కు నిజంగా దేశ భక్తి వుంటే ఏప్రిల్ 23 న జరిగిన అఖిల పక్ష సమావేశానికి ఎందుకు రాలేదో ప్రధాని మోడీని ప్రశ్నించాలని, ఉగ్రవాద దాడి జరిగి 8 రోజులైనా ఒక్క ఉగ్రవాదిని కూడా ఎందుకు పట్టుకోలేదో మోడీని ప్రశ్నించాలని అంతే తప్ప కాంగ్రెస్ పై అవాకులు, చవాకులు పేలవద్దని పవన్ కళ్యాణ్ కు తులసి రెడ్డి సూచించారు.

# ప్రైవేటు పాఠశాలలోపేద విద్యార్థులకు 25% అడ్మిషన్లు ఉచితం

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలో ఉన్న 25% సీట్లను పేద విద్యార్థులకు ఆర్‌టిఈ 2009 ప్రకారం ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ బి మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వలి ఒక ప్రకటనలు తెలిపారు ఈ దరఖాస్తులు మే 2తేదీ నుండి అమల్లో ఉన్నట్లు తెలిపారు ఒకటి నుంచి 10వ తరగతి వరకు నమోదు చేసుకోవాల్సిందిగా తల్లిదండ్రులకు తెలియజే శారు 25% క్రింది రోస్టర్ విధానంలో కేటాయించారు ప్రతికూల పరిస్థితుల్లో ఎదుర్కొంటున్నవారికి 5 పెర్సెంట్ షెడ్యూల్ కులాల వారికి 10 పెర్సెంట్ షెడ్యూలు తెగలు 4% బలహీన వర్గాలు మైనార్టీలకు 6% అన్ని కలిపి 25% సీటు కేటాయించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎంఈఓ 1 ప్రేమ సాగర్ సిబ్బంది విజయ్ కుమార్ చిన్నరాయుడు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో కూలుతున్న మూడంతస్తుల భవనం : తప్పిన పెను ప్రమాదం

### విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం..



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులో మూడంతస్తుల భవనం కూలుతున్నది. కాగా సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. అయితే విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం వుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే... పట్టణంలోని శివాలయం వీధిలోని ఓల్డ్ బివీఎస్ థియేటర్ ముందు ఉన్న మూడంతస్తుల శిథిలావస్థలో ఉన్న భవనం బుధవారం నుండి కూలుతోంది. ఉదయం నుంచి రెండుసార్లు భవన గోడలు కూలాయి. ఈ భవనం కింద చెప్పులు వ్యాపారం చేసుకుంటూ ఉన్న వారికి పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ భవనం అనుకొని విద్యుత్ లైన్లు ఉండడం ఈ వీధిలో ఎక్కువ జనసంచారం ఉంటున్న నేపథ్యంలో ఎప్పుడైనా భవన శిథిలాలు కూలితే విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం లేకపోలేదు. బుధవారం ప్రొద్దుటూరులో పడుతున్న భారీ వర్షానికి మరిన్ని భవన శిథిలాలు కూలే అవకాశం వున్నట్లు సమాచారం. అధికారులు వెంటనే అప్రమత్తమై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## పార్టీ కోసం శ్రమించే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో శ్రమించే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని, అధిష్టానం గుర్తిస్తుందని టిడిపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ.. బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి సిఫార్సు మేరకు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచురు సూర్యనారాయణ రెడ్డిని డిసిసి బ్యాంక్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. పార్టీ కోసం శ్రమించే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మరువదని మరొకసారి నిరూపించడమైందన్నారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రసాద్, రెడ్డయ్య, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## 34 ఎర్రచందనం దుంగలు పట్టివేత వాహనం సీజ్



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఇప్పెంట వద్ద ఫారెస్ట్ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులను చూసి కొంత మంది వ్యక్తులు ఇనోవా కారు వదిలేసి పారిపోయారు. అధికారులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఉన్న 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. ఆ మేరకు అధికారులు కేసు నమోదు చేశారు. ఇన్నోవా కారు రిజిస్ట్రేషన్ ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## పిడుగుపాటుకు రైతు మృతి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులో బుధవారం పిడుగుపాటుకు రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే... బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగులు పడటంతో మండలంలోని మీనాపురం గ్రామానికి చెందిన రైతు చిట్టి బోయిన మునిస్వామి (45) పొలం పనులకు వెళ్లిపొలాలలో పిడుగు పడి చనిపోయినట్లు సమాచారం.కాగా మృతదేహాన్ని ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

## భక్తిశ్రద్ధలతో శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సంబటూరు గ్రామం లో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు బుధవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి 34వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం నుంచి హెూమాలు అర్చనలు నిర్వహించారు స్వామివారికే ప్రత్యేక అలంకరణ నిర్వహించి అత్యంత వైభవంగా స్వామివారి కళ్యాణ మహెూత్సవం స్వామివారి భక్తుల సమక్షంలో సంబటూరు గ్రామంలోని వేద పండితుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంబటూరు గ్రామ ప్రజలు మరియు స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన కడప డిసిసిబి చైర్మన్ - మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ గా నియమితులైన మంచూరి సూర్యనారాయణ రెడ్డి బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డి లను వారి నివాసంలో తన నియామకానికి సహకరించినందుకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనువాసుల రెడ్డి , గురు ప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 2న ప్రధాని రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలి!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### వీసీ ద్వారా నియోజకవర్గ ప్రత్యేకధికారులకు ఆదేశం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :**

మే నెల 2వ తేదీన భారత ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర రాజధానిలో పర్యటించనున్నారని.. ఆయన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. భారత ప్రధాని రాష్ట్ర పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో జిల కలెక్టర్ డా. శ్రీధర్.చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం నుండి 10 వాహనాల ద్వారా ప్రధాని సభా కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. అందుకే సంబంధించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యక్రమాన్ని సజావుగా సాగేలా.. మన జిల్లా వంతు అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులైన వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి 21వ సప్తాహ మహెూత్సవాలు ఘనంగా ప్రారంభం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండలంలోని దిరశవంచ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో 21వ సప్తాహ మహెూత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 1990లో ఆలయం పునరుద్ధరణకు శ్రీకారం చుట్టి మొదటిసారి సప్తాహ మహెూత్సవాలు నిర్వహించారు. అప్పటి నుండి ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది ఉత్సవాలు ఈనెల 30 నుంచి వచ్చేనెల 7 వరకు జరుగనున్నాయి. కమిటీ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. బుధవారం ఉదయం భజనలతో స్వామివారికి నూతన వస్త్రాభిషేకం, మధ్యాహ్నం నైవేద్యం, రాత్రి ఉత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోడపాడు గ్రామానికి చెందిన బీజీవేముల రామసుబ్బారెడ్డి, బీజీవేముల రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా ఉత్సవ నిర్వహణ, అన్నదానం, వస్త్రాబిషేకం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి, చెన్నారెడ్డి చెన్నారెడ్డి, కత్తెరపల్లె కేశవరెడ్డి తదితరులు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలు స్థానిక ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఎంతో ఉపయోగకరం

### -కడప జిల్లా విద్యాశాఖాధికారి షేక్ శంషుద్దీన్



**కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:**

యుటిఎఫ్‌చే నిర్వహించబడుతున్న ఉచిత కోచింగ్ డీఎస్సీ అభ్యర్థులకు వరం లాంటిదని కడప విద్యాశాఖాధికారి శంషుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరుగుతున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ కు విచ్చేసి అభ్యర్థులకు సైకాలజీ తరగతి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం తర్వాత మెగా డీఎస్సీ ని నిర్వహించడం, కేవలం 40 రోజులు మాత్రమే పరీక్షలకు సమయమున్న పరిస్థితులలో డీఎస్సీ అభ్యర్థులు వేలాది రూపాయలను వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేకుండానే కడపలోని యుటిఎఫ్ భవన్లో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళుతున్న యుటిఎఫ్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నవతరం ప్రభుత్వ ఉపాధ్యాయులను తయారు చేయాలనే సంకల్పంతో కోచింగ్ ను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్య నిరాధారణకు గురైతే పేద, బడుగు, బలహీనవర్గాల వారు ఉచితంగా విద్యనందుకునే అవకాశాన్ని కోల్పోతారన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే అద్భుత ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారు. విద్య రంగ పరిరక్షణలో భాగంగానే విలువలతో కూడిన ఉపాధ్యాయ తరాన్ని సమాజానికి అందివ్వడం కోసం ఆర్థికంగా వెనుకబడిన డీఎస్సీ అభ్యర్థులకు వెసులుబాటు కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఉద్దండులైన అధ్యాపకుల చేత డీఎస్సీ ఉచిత కోచింగ్ ను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ బోధకులు మస్తాన్, జిల్లా కార్యదర్శి సివి రమణ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ బాబు, డిఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన పునః ప్రతిష్ట మహోత్సవం

## దేవతమూర్తులవిగ్రహప్రాణ ప్రతిష్ట

## పార్వతి పరమేశ్వరుల కళ్యాణం ... పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే







రాజుపాళెం,మేజర్ న్యూస్: పునః ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గోపాయ పల్లె గ్రామంలో నిర్మించిన నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీ రామేశ్వర స్వామి పార్వతీ పరమేశ్వరులు గణపతి నాగదేవతలు ద్వజ శిఖర నవగ్రహ చౌడేశ్వరి దేవి పరివార దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్టకార్యక్రమాలు జరిగాయి ఉదయం నుండే పాతఃకాల పూజ యంత్ర అభిషేకం దేవతామూర్తుల అభిషేకం గర్భ మందిర పూజా కార్యక్రమాలఅనంతరం యంత్ర ప్రతిష్ట స్థాపన దేవతా మూర్తుల విగ్రహ ప్రాణప్రతిష్ట శాస్త్రస్థంగా అర్చకులు నిర్వహించారు బింబ కాలన్యాసం గోదర్శనం కుస్మాండబలి ప్రధానం మహా పూర్ణా హుతి పూజా కార్యక్రమాలు జరిగాయి ఆలయ ఆవరణంలో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి కడప జెడ్పీ చైర్మన్ గోవిందరెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘు రామిరెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు ముందుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కడప పార్లమెంటు సభ్యునికి ఆలయ మర్యాదలతో వేద పండితులు స్వాగతం పలికారు ముందుగా కలశాలను దర్శించుకుని పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కైప నాగ వెంకట ఆనంద్ కుమార్ శర్మ ఆచార్యత్వంలో అర్చకులు నిర్వహించారు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డిలకు వెల్లాల దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి పద్మావతమ్మ సుంకుగారి రామ సుబ్బారెడ్డిలు ఘన స్వాగతం పలికిసన్మానం చేశారు కడప ఎంపీ అవినాష్ రెడ్డి జడ్పీ చైర్మన్ గోవిందరెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డిలకు జడ్పిటిసి సభ్యురాలు జిరెడ్డి అంజనికుమారి ఆ గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు వారికి సత్కారం చేశారు ఆ గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన బంధువులు ప్రజలు పెద్ద ఎత్తున పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాలుపంచుకున్నారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పెద్ద ఎత్తున టిడిపి వైసిపి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం

## పాశం లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## ఎద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు

## ఆలయ అర్చకులు గొల్లా పిన్ని నరసింహామూర్తి శర్మ



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులోని రామాలయం వీధిలోని శ్రీ రామాలయంలో సీతారామ చంద్రులకు కళ్యాణ మహోత్సవం వేద పండితులచే నిర్వహించారు. రామాలయం నిర్మించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ వారిచే ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు గొల్లాపిన్ని నరసింహామూర్తి శర్మ సీతారాములకు కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవమునకు చుట్టు పక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొ న్నారు. పాశం లక్ష్మీ నరసయ్య దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

# నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సునీల్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని కలమల్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా సునీల్ కుమార్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న త్రిమూర్తి కలసపాడు పిఎస్‌కు బదిలీ కాగా కడప సైబర్ క్రైమ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సునీల్ కుమార్ రెడ్డి కలమల్ల పిఎస్ కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్ రెడ్డికి పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు.

# మురళికి వాణిజ్య శాస్త్రంలో వైవీయూ డాక్టరేట్



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ అనంతపురం జిల్లాలో చేనేత కార్మికుల జీవితాలపై అధ్యయనం చేసిన యోగి వేమన యూనివర్శిటీ వాణిజ్య శాస్త్ర విభాగ రీసెర్చ్ స్కాలర్ ఎం. మురళి కి డాక్టరేట్ (పీహెచ్‌డీ) లభించింది. “ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో చేనేత కార్మికుల సంక్లిష్టత ,సవాళ్లు అన్వేషణ– ఒక అధ్యయనం ( ఏ స్టడీ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ ద కాంప్లెక్సిటీస్ అంటే ఛాలెంజెస్ ఆఫ్ హ్యాండ్లూమ్ వీవర్స్ ఇన్ అనంతపూర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) “ అనే అంశంపై వాణిజ్య శాస్త్ర శాఖ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి విశ్వవిద్యాలయానికి సమర్పించారు. నిపుణుల బృందం అధ్యయనం చేసి ఈయన సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ధారించారు. ఈ మేరకు ఎం మురళికి యోగివేమన విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.కె.ఎస్.వి. కృష్ణారావు డాక్టరేట్ ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. ఎం. మురళి విద్యా పరిశోధనలకు విలువైన కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సిలబస్ అనుసరించి బీకాం బీ.బీ.ఏ. విద్యార్థుల కోసం వివిధ టెక్స్ట్ బుక్ లలో 8 అధ్యాయాలను ఈయన వ్రాశారు. మురళి రాసిన పరిశోధన పత్రాలు ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. పలు జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. అనంతపురంలోని శ్రీ సాయిబాబా జాతీయ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఎం.మురళి కి డాక్టరేట్ లభించడం పట్ల వైవీయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, వైవీయూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యాపకులు, సహచర స్కాలర్లు అభినందించారు..

# జక్కు వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : జక్కు వారి వివాహ వేడుకల్లో ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. బుధవా రము మండల కేంద్రమైన దువ్వూరులోని సి.వి.వి కళ్యాణమండపం నందు మాచన పల్లె గ్రామ వాస్తవ్యులు జక్కు యర్రమల్లయ్య గారి వెంకట శివారెడ్డి ధర్మపత్ని నిర్మల కుమారుడు మల్లికా ర్జున్ రెడ్డి, వినీలా వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి టిడిపి నాయకులు సాకం నాగేశ్వర్ రెడ్డి, బుసా వెంకట సుబ్బారెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

# ప్రజాసమస్యలు పైన పోరాడితే హౌస్ హరెస్ట్ చేస్తారా

## పులివెందుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



పులివెందుల మేజర్ న్యూస్ ప్రశ్నించే గొంతును అడ్డుకుంటారా అని, ప్రజాస్వామ్య దేశంలో ప్రజాసమస్యలు పైన పోరాడితే హౌస్ హరెస్ట్ చేయడం చాలా విడ్డురం ఉందని పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూప్రజా హక్కులను కాల రాస్తే ఈ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ చూస్తూ సహించేది లేదన్నారు. ఉద్దండ రామునిపాలెంలో షర్మిల పర్యటనను ఖరారు చేయగా ఆమెను ఇంటి నుండి బయటకు వెళ్లకుండా భారీగా పోలీసులు మోహరించడం 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్దండ రాముని పాలెంలో శంకుస్థాపన ఆ ప్రాంతంలో షర్మిల పర్యటించాలని నిర్ణయిం చినందుకు పోలీసులు ఆంక్షలు విధించడం చాలా బాధాకర మన్నారు. ఇలాంటి బెదిరింపు చర్యలకు కూటం ప్రభుత్వం పాల్పడితే, కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం మరింత రూపు దాల్చడం ఖాయం. ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తే ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు అన్నారు. ఇప్పుడే కూటమి ప్రభుత్వంపై ప్రజలు మే జారిపోయారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూట మి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజధాని కోసం అడిగేందుకు వస్తున్న షర్మిళాలు ఆపడం చాలా దారుణం అన్నారు.

# లలిత కళాభిరామ పింఛన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలో శ్రీ లలిత కళాభిరామ పించం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రెసిడెంట్ గొల్లపల్లి జయన్న, మరియు వైస్ ప్రెసిడెంట్ గురయ్య తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య చేతుల మీదుగా ఈ చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందించారు.

# వేసవి ప్రారంభాన్ని సూచించే పురాతన మూలాల యూరోపియన్ పండుగ మేడే

## నేడు కార్మికుల దినోత్సవం మే డే




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మే డే అనేది వేసవి ప్రారంభాన్ని సూచించే పురాతన మూలాల యూరోపియన్ పండుగ, దీనిని సాధారణంగా మే 1 న జరుపుకుంటారు, ఉత్తర అర్ధగోళంలో వసంత విషువత్తు జూన్ అయనాంతం మధ్య సగం దూరంలో ఉత్సవాలను మే ఈవ్ అని పిలువబడే ముందు రోజు రాత్రి కూడా నిర్వ హించవచ్చు. సంప్రదాయాలలో తరచుగా అడవి పువ్వులు ఆకుపచ్చ కొమ్మలను సేకరించడం ("మేలో తీసుకురావడం"), పూల దండలు నేయడం, మే రాణికి పట్టాభి షేకం చేయడం (కొన్నిసార్లు మగ సహచరు డితో), మేపోల్ , మే చెట్టు లేదా మే బుష్‌ను ఏర్పాటు చేయడం, దాని చుట్టూ ప్రజలు నృత్యం చేయడం పాడటం వంటివి ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో భోగి మంటలు కూడా పండుగలో ప్రధాన భాగం. ప్రాంతీయ రకాలు సంబంధిత సంప్రదాయాల లో మధ్య ఉత్తర ఐరోపాలో వాల్‌పుర్గిస్ నైట్, గేలిక్ పండుగ బెల్టేన్, వెల్ష్ పండుగ కాలన్ మై బ్లెస్డ్ వర్జిన్ మేరీకి మే భక్తి ఉన్నాయి. ఇది పురాతన రోమన్ పండుగ ఫ్లోరాలియాతో కూడా ముడిపడి ఉంది. మే 1న జరుపుకునే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని మే డే అని కూడా పిలుస్తారు, కానీ రెండింటికీ వేర్వేరు చరిత్రలు ఉన్నాయి.

**మూలాలు మరియు వేడుకలు**

రోమన్ రిపబ్లిక్ కాలంలో ఏప్రిల్ 27 నుండి మే 3 వరకు జరిగిన రోమన్ పువ్వుల దేవత ఫ్లోరా పండుగ ఫ్లోరాలియాతో మరియు మే నెలలో ప్రతి మూడు సంవత్స రాలకు ఒకసారి జరిగే డయోనిసస్ మరియు ఆఫ్రొడైట్‌ను జరుపుకునే మైయుమా లేదా మైయుమాతో మే వేడుకలు ప్రారంభమ య్యాయి. ఫ్లోరాలియా నాటక ప్రదర్శనలతో ప్రారంభమైంది. ఫ్లోరాలియాలో, ఉత్సవాల్లో భాగంగా కుందేళ్ళు మేకలను విడిచిపెట్టారని ఓవిడ్ చెప్పారు. జనసమూహాల ను వెట్చెస్, బీన్స్ లూపిన్‌లతో కొట్టారని పెర్సియస్ రాశాడు. ఫ్లోరిఫెర్టమ్ అనే ఆచారం ఏప్రిల్ 27 లేదా మే 3న నిర్వహించబడింది. ఈ సమయంలో గోధుమ కంకుల కట్టను ఒక మందిరంలోకి తీసుకువెళ్లారు, అయితే ఈ భక్తి ఫ్లోరా లేదా సెరెస్‌కు చేయబడిందా అనే ది స్పష్టంగా లేదు. ఫ్లోరాలియా పోటీ కార్య క్రమాలు కళ్లద్దాలు ఫ్లోరాకు బలితో ముగి సింది. మైయోమాను కనీసం 2వ శతాబ్దం ప్రారంభంలోనే జరుపుకున్నారు, నెల రోజుల పాటు జరిగే ఈ పండుగ ఖర్చులను కొమొ డస్ చక్రవర్తి కేటాయించి నట్లు రికార్డులు చూపిస్తున్నాయి జాన్ మలాలాస్ 6వ శతాబ్దపు చరిత్రల ప్రకారం మైయోమా అనేది రాత్రి పూట జరిగే నాటకీయ ఉత్సవం, దీనిని ప్రతి మూడు సంవత్సరా లకు ఒకసారి నిర్వ హిస్తారు దీనిని ఆర్గీస్ అని పిలుస్తారు, అంటే డయోనిసస్ ఆఫ్రొడైట్ రహస్యాలు దీనిని మే-ఆర్టెమిసి యోస్ నెలలో జరుపుకుంటారు కాబట్టి మైయోమాస్ అని పిలుస్తారు. ఈ సమయంలో, 30 రోజుల రాత్రిపూట వినోదాల పండుగను కవర్ చేయ డానికి ప్రభుత్వం టార్చెస్, లైట్లు ఇతర ఖర్చుల కోసం తగినంత డబ్బును కేటాయించింది. మైయోమాను అద్భుతమైన విందులు నైవేద్యాలతో జరుపుకున్నారు. దాని విచ్చల విడి తనానికి ఉన్న ఖ్యాతి, కాన్స్టాంటైన్ చక్ర వర్తి పాలనలో దానిని అణచివేయడానికి దారి తీసింది. అయితే దాని తక్కువ దుర్మార్గపు వెర్షన్ ఆర్కాడియస్ హెూనోరియస్ పాలనలో క్లుప్తంగా పునరుద్ధ రించబడింది. కానీ అదే కాలంలో మళ్ళీ అణచి వేయబడింది. మధ్య యుగాలలో, ఉత్తర ఐరోపాలోని చాలా ప్రాంతాలలో రాత్రిపూట భోగి మంటలు వెలిగిం చడం ద్వారా మే ఈవ్ జరుపు కునేవారు. జర్మనీ దేశాలలో ఇది వాల్‌పుర్గిస్ నైట్‌గా మారింది ఇది మే 1 870న సెయింట్ వాల్‌పుర్గా అధికారిక కాననైజేషన్‌ను గుర్తుచేసుకుంది. ఇది భోగి మంటలు వెలి గించే సంప్రదా యాన్ని కొనసాగించింది. జానపద రచయిత జాక్ శాంటినో "ఆమె రోజు మరియు దాని సంప్రదాయాలు దాదాపుగా ఈ సమయంలో జరిగిన క్రైస్తవ పూర్వ వేడుకలకు సంబంధిం చినవని చెప్పారు. గేలిక్ సంస్కృతిలో మే 1 బెల్టెన్ లేదా సెట్షామ్‌హైన్ వేడుక, వెల్ష్ వారికి ఇది కాలన్ మై లేదా సింటెఫిన్. క్రీ.శ. 900లో మొదటి సారి ధృవీకరించబడిన ఈ వేడుక ప్రధానంగా పశువులుఇతర పశువులను వేసవి పచ్చిక బయళ్లకు తరలించినప్పుడు వాటిని ఆశీర్వ దించడానికి అగ్నిని ప్రతీకాత్మకంగా ఉపయోగించడంపై దృష్టి పెట్టింది. ఈ ఆచారం 19వ శతాబ్దం ప్రారంభంలో కూడా కొనసాగింది. ఆ సమయంలో పశువులు తమ పాలను దేవ కన్యలు దొంగిలించకుండా కాపాడుకోవడానికి నిప్పుల మీద నుండి దూకేవి. అదృష్టం కోసం ప్రజలు కూడా నిప్పుల మీద నుండి దూకేవారు. 18వ శతాబ్దం నుండి, చాలా మంది రోమన్ కాథలిక్కులు మే - మే డేలను - బ్లెస్డ్ వర్జిన్ మేరీకి వివిధ మే భక్తితో జరుపుకుంటున్నారు. కళా కృతులు, పాఠశాల స్కిట్‌లు వాటిలో, మేరీ తల తరచుగా మే కిరీటంలో పూలతో అలంకరించ బడుతుంది. మే 1 అనేది కార్మికుల కాథలిక్ పోషకుడైన సెయింట్ సెయింట్ జోసెఫ్ ది వర్కర్, వడ్రంగి, తల్లి మేరీ భర్త యేసు పెంపుడు తండ్రి రెండు విందు రోజులలో ఒకటి. సెయింట్ జోసెఫ్‌కు మరొక విందును భర్తీ చేస్తూ, ఈ తేదీని 1955లో పోప్ పియస్ మే రోజున కమ్యూనిస్ట్ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలకు ప్రతి రూపంగా ఎంచుకున్నారు. యూరప్ ఉత్తర అమెరికా రెండింటి లోనూ గమ నించిన అత్యంత ప్రసిద్ధ ఆధునిక మే డే సంప్రదాయాలలో మేపోల్ చుట్టూ నృత్యం చేయడం మే రాణికి పట్టాభిషేకం చేయడం ఉన్నాయి. 20వ శతాబ్దం చివరి నుండి ప్రజాదరణ తగ్గుతోంది, సాధారణంగా పొరుగువారి ఇంటి ముంగిట అనామకంగా వదిలివేయ బడిన "మే బుట్టలు", స్వీట్లు లేదా పువ్వులతో కూడిన చిన్న బుట్టలను ఇచ్చే సంప్రదాయం. 20వ శతాబ్దం చివరలో, చాలా మంది నియో పాగన్లు కొన్ని పాత అన్యమత పండుగలను పునర్నిర్మించడం వాటిని ఇటీవల అభివృద్ధి చెందిన యూరోపియన్ లౌకిక కాథలిక్ సంప్రదా యాలతో కలపడం మే డేను అన్యమత మతపరమైన పండుగగా జరుపుకోవడం ప్రారంభించారు

# ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఇకపై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

## దువ్వూరు ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ ఎస్. రమణ



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నాలుగు ప్రాంతీయ బ్యాంకులు విలీనం అయినట్లు దువ్వూరు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎస్. రమణ తెలిపారు. బుధవారం దువ్వూరులోని ఏపీజీబీ బ్యాంకులో మేనేజర్ ఎస్ రమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లు అన్ని విలీనం అయ్యా యని తెలిపారు. ఈ నాలుగు బ్యాంకులు విలీనం అయి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా అవతరించినట్లు తెలిపారు. విలీనం అయినప్పటికీ ఖాతా నెంబర్లు, ఐఎఫ్ ఎస్‌సికోడ్ నెంబర్ లేదా బ్రాంచి చిరునామాలతో ప్రస్తుతానికి ఎలాంటి మార్పు లేదని ఖాతాదారులకు అయన తెలియజేశారు.

# ఇప్పటికైనా పాకిస్తాన్ నీచ బుద్ధి మానుకోవాలి

## -జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతం లో సంతోషం కోసం విహార యాత్రకు వచ్చిన పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా వచ్చి అమానుషంగా దాడి చేసి 28 మందిని చంపడం పిరికిపంద చర్య అని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా షాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. ఈరోజుపట్టణంలోని తాడిపత్రి రోడ్డులో వైయస్సార్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధికార జాయింట్ సెక్రెటరీ మరియు 1వ వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ ఆధ్వర్యంలో పాకిస్థానీ ఉగ్రవాదులు ఫెయిల్గామ్ లో పర్యాటకులను అతి దారునంగా చంపిన విషయంపై ఖండిస్తూ పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జామీయా మసీదు పీఠాధిపతి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లిం భాయి భాయి అంటూ సోదర భావంతో ఎలాంటి విద్వేషాలు లేకుండా జీవిస్తున్నారని, అలాంటి భారతదేశంలో పాకిస్తానీ ఉగ్రవాదులు దొంగచాటుగా వచ్చి ఒక్కసారిగా అమాయక ప్రజలపై దాడి చేసి చంపడం ఎంతో నీచమైన చర్యఅన్నారు. అనంతరం మైనార్టీనాయకులు ముల్లా జానీ మాట్లాడుతూ ఎప్పటికీ భారత దేశంలో పుట్టిన ముస్లింలు ఇక్కడే పుట్టారని ఇక్కడే చస్తారని, దేశం కోసం పోరాటం చేయ వలసి వస్తే ఎప్పటికైనా భారత దేశంలోని ముస్లింలు ముందు వరుసలోఉంటారని తెలిపారు. పాకిస్తాన్ నీచులు చేసిన పిరికి పంద చర్య ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి పనులు చేస్తే చెప్పుతో కొట్టినట్టు బుద్ధి చెబుతామని తెలిపారు. అనంతరం పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ పేరు పై పెట్రోల్ పోసి తగల బెట్టారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుల్లో ఉత్తమ ప్రతిభకు అందని ఆర్థిక చేయూత

## విద్యార్థిని వైష్ణవికి అందని ఆర్థిక ప్రోత్సాహం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఎస్వీగిరి కాలనీకి చెందిన వైష్ణవి అనే విద్యార్థిని, పదవ తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనపరిచి 600 మార్కులకు గాను 586 మార్కులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. షెడ్యూల్డ్ కులానికి చెందిన వైష్ణవి, ముద్దనూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి, పదవ తరగతి పరీక్షల్లో మార్కులను సాధించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అయితే ఇలాంటి ప్రతిభావంతురాలకు ఎలాంటి ఆర్థిక చేయురీత లభించలేదు. ఎవరు ఎలాంటి ఆర్థిక ప్రోత్సాహము అందివ్వ లేదు. పదవ తరగతి పరీక్షల్లో ఉన్నత స్థానాన్ని సాధించినందుకు పలువురు ప్రముఖుల నుండి ప్రశంసలు, సన్మానాలు అయితే అందాయి గానీ ఆర్థిక చేయూత మాత్రం ఎక్కడి నుంచి రాలేదు. ఇంతటి ప్రతిభావంతురాలైన విద్యార్థినికి ఆర్థిక చేయూతను అందించినట్లయితే, పై చదువుల్లో ఇంకా ఉన్నత ప్రతిభను కనపరచి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోగలరు. ప్రతిభగల విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చదువుల్లో మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఉంటే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆర్థిక ప్రోత్సాహాన్ని, పై చదువులను చదివేందుకు సద్వినియోగించుకొని చదువుల్లో ముందుకు సాగ గలరు. చదువుల్లో ప్రతిభ ఉండి, ఆర్థికంగా వెనుకబడిన స్థితిలో ఉన్న వారికి ఈ ఆర్థిక ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగ పడగలవు. ఇలాంటి ప్రతిభావంతురాలైన వారిని ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ఆర్థిక సహకారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రోత్సాహకాల అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# శిధిలావస్థకు చేరిన మ్యూజియంని అభివృద్ధి చేయాలి డివైఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మల మడుగు నియో జక వర్గంలో మైలవరం మండలంలోని చరిత్ర కలిగినటువంటి మ్యూజి యం పురావస్తు శాఖ అధికారులు మ్యూజియం ని మరమ్మతులు చేసి అభివృద్ధిలో తీసుకొని రావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విరణాల శివకుమార్ తెలిపారు బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మైలవరం విజయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చరిత్ర కలిగినటువంటి మ్యూజియం నేడు మూతపడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రేపటి తరానికి గత చరిత్ర ఆనవాళ్లు ఈ మ్యూజియం సందర్శన అన్నారు. పురావస్తు కత్తులు నాణ్యాలు ఇతర అనేక ఉంటే మన చరిత్ర ఎంతో తెలుసుకునే అవకాశం ఉంది అన్నారు. మైలవరం మ్యూజియం అధికారుల నిర్లక్ష్యం కారణంగా బూత్ బంగ్లా గా తయారైందన్నారు. కావున అధికారులు పురావస్తు శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి మ్యూజియానికి మరమ్మతులు నిర్వహించి అభివృద్ధిలోకి తీసుకొని వచ్చి గత వైభవాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకుల లక్ష్మీనారాయణ,దాసు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మేడేని జయప్రదం చేయాలని సీఐటీయూ మైలవరం మండల కమిటీ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్ తెలిపారు. మైలవరం లో బుదవారం నాడు స్థానిక ఆటో స్టాండ్ నందు మేడేకు సంబంధించినటువంటి కరపత్రాలను మైల వరం ఆటో వర్కర్స్ యూనియన్, (సిఐటియు అనుబంధం) కార్యదర్శి గేబుసా (నన్నే)తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 8 గంటల పని విధానాన్ని సాధించు కున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. అంతటి చరిత్ర కలిగిన 8గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా కార్మికలో హక్కులు హరించే విధంగా నిర్ణయాలు తీసుకుని 8గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేసి 12 గంటల దినాన్ని అమలు చేయడానికి కేంద్రం కుయుక్తులు పడుతుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం 8గంటల పని విధానాన్ని సిఐటియు అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిలబడి పోరాడడం జరుగు తుందని అన్నారు. అటువంటి చరిత్ర కలిగిన మేడేని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని జయప్రదంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మైల వరం ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ మే 1న మేడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ ,రవి లు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల లోని ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు వెంకటరమణ, పద్మజ కుమార్తె వేంకట శిరీష, సూరజ్ వివాహం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమానికి వైయెస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఆర్య వైశ్య నాయకులు ప్రముఖులు మండి మర్చంట్ సెక్రెటరీ పుల్లగూర సుధాకర్, వెంకటేశ్వర దేవస్థానం ఇంచార్జ్ పర్సనల్ ఇన్చార్జి మిట్ట శ్రీహరి, కాంభోజి గంగాధర శెట్టి వాసవి ఫంక్షన్ హాల్ ఇంచార్జ్ మిట్ట జనార్దన్ శెట్టి, నాగభూషణం, కాంబోజి మల్లికార్జున శెట్టి ఎంఎల్ నరసిం హుల శెట్టి జూటూరు సుగుణాకర్ రావు ఎల్ఐసి చంద్రమౌళి జూటూరు ప్రభాకర్‌రావు టీచర్ గంగి శెట్టి అందరూ ఆర్యవైశ్య సంఘం నాయకులు వధూవరులకు ఆర్యవైశ్య సంఘం తరపున అమ్మవారిది మెమెంటు అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

**ఎ.రఘునాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం, కడప డివిజన్**



కడప సిటీ మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నదని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ కార్యదర్శి ఏ రఘునాథ్ రెడ్డి తెలిపారు . బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐ ఆర్ డి ఏ మంత్రసాని పాత్ర పోషిస్తున్నది. బీమా రంగంలో 100% ఎఫ్డిఐ పెంచుతూ విదేశాల్లో ఎత్తిపోయిన బీమా కంపెనీలను మనదేశంలోకి నేరుగా అనుమతిస్తున్నది. ఎవరికి ఉపయోగపడని ఐ పీ ఓ మరోసారి ఇవ్వాలని, ఎల్ ఐ సి షేర్లు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నదని తెలిపారు.సంస్థలో కొన్ని అపరిష్కృత సమస్యలపై ఉద్యోగులలో ఆందోళన నెలకొన్నదని అన్నారు. మనమం తా ఉద్యోగులం, కార్మికులం. మన మతాలూ, కులాలూ ఇంటికే పరి మితం. కానీ ప్రభుత్వాలు వాటిని బజారులో చర్చిస్తున్నాయి. మన మధ్య చీలికలు తెస్తున్నాయి, మన ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. ఉద్యోగ వర్గం, కార్మిక వర్గం ఏదైనా సాధించుకోవాలి అంటే అవగాహన, ఐక్యత, పోరాటం చాలా అవసరం. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లా యిస్ యూనియన్ ఈ సమస్యలను అన్నింటినీ లోతుగా చర్చించింది. ఒక గట్టి పోరాటం చేయాలని మే 20 న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చింది. ఈ సమ్మె గత అన్ని సమ్మెల కంటే గొప్పగా జరగాలి. ఈ సమ్మె మన కోసం, మన బిడ్డల కోసం, మన భవిష్యత్తు కోసం ు అని స్పష్టం చేస్తున్నది. కేంద్ర కార్మిక సంఘాలు కూడా అదే రోజు సమ్మె చేస్తున్నాయి. మే 20 న కనీ వినీ ఎరుగని ఉధృత స్థాయిలో సమ్మె జరగబోతున్నది. ఎప్పుడు సమ్మె జరిగినా కడప డివి జన్ దేశంలోనే లో ఒకటిగా ఉంటున్నాం. మే 20 సమ్మె గతం కంటే కూడా గొప్పగా జయప్రదం చేస్తాం ! ప్రస్తుతం దేశంలో 29 కార్మిక చట్టాలను గురించి 4 లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గ ఐక్యతను నిర్వీర్యం చేయడానికి కార్పొరేట్ శక్తులు చేస్తున్న ప్రయ త్నాలను వమ్ము చేయడానికి, మన హక్కుల మీద జరగబోయే దాడులను తిప్పి కొట్టడానికి, త్వరలో దేశవ్యాప్తంగా చేయబోయే ఐక్య నిరసనలకు "మే డే కార్యక్రమాలు" మరింత స్ఫూర్తి కలిగిస్థాయి అనడం లో ఎటువంటి సందేహం లేదు !

# వైయస్ షర్మిలను హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గకరం

కడప సిటీ మేజర్ న్యూస్. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటన నేపథ్యంలో వైయస్ షర్మిల పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను హౌస్ సారెస్ట చేయడం చాలా దుర్మార్గకరమని కాంగ్రెస్ పార్టీ నగర్ ఉపాధ్యక్షులు అమిత్ గారు తెలిపారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కడప నగర ఆఫీసులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అమరావతి పర్యటన నేపథ్యంలో మన రాజధాని కోసం ఏం అడగాలి అనే విధివిధానాలు కోసం పార్టీ కార్యాలయానికి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైస్ షర్మిల రెడ్డిని ఎందుకు మీ పోలీసులతో అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు .బయటకు రానీయకుండా ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారు.రాజ్యాంగ హక్కులను ఎందుకు ఉల్లంఘిం చాలని ప్రయత్నిస్తున్నారు? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు హమీద్, డివిజన్ ఇంచార్జ్లు బాబ్జి , జహార్, కమల్, దినకర్ రెడ్డి, రంతుల్లా ఖాన్. తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాకు విశేష స్పందన

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద గల మెప్మా కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది పులివెందులలోని ఆదిత్య బిర్లా కంపెనీ వారు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు మాట్లా డుతూ ఈ జాబ్ మేళా ప్రత్యేకించి మహిళల కోసమే ఏర్పాటు చేశారని దీనిని అర్హులైన మహిళలందరూ సద్వినియోగపరచుకోవా లన్నారు ఆదిత్య బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో టైలరింగ్‌కు సంబంధిం చిన జాబ్ మేళాను ఏర్పాటు చేశారన్నారు. ఈ జాబ్ మేళాలో నిరక్షరాశులతో పాటు ఐదవ తరగతి నుంచి డిగ్రీ చదివిన మహిళలు కూడా పాల్గొని వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో 185 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 150 మంది సెలెక్ట్ అయ్యారు ఈ కార్యక్రమంలో అధికారులు మెప్మా అధికారి సియం యం హరి ప్రసాద్,రామాంజనేయులు, నాగలక్ష్మి ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధులు జయకుమార్ ప్రభాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నివారణకై అవగాహన కార్యక్రమం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి**



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం అయిన దువ్వూరులో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలకి18 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయడం నేరమన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి, ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 1098 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ గురించి అవగాహన కలిగించారు. అలాగే పూజారులు, ఫోటో గ్రాఫర్ లు, సప్లైయర్స్,ముస్లిం మత పెద్దలు, పాస్టర్లు బాల్యవివాహాల నివారణకు సహకరించాలని తెలిపారు. అలాగే మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత, ముస్లిం మత పెద్దలు గౌస్ లాజం,పూజారి నరసింహ చారి, ఫోటోగ్రాఫర్ గౌస్,సప్లైయర్స్ నిర్వాహకులు, అంగన్వాడి వర్కర్స్ అయేషా,ప్రసన్న కుమారి, సునీత, కవిత, సుభద్ర, రూహా, కుమారి, ఆశా వర్కర్ సుజాత, గ్రామంలోని మహిళలు, కిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ ఈకేవైసీ నిరంతర ప్రక్రియగా మార్చాలి

**పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్**



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు నాలుగవ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది, అయితే రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి అని లేదంటే రేషన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉందనే కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది, ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, ఇతర ప్రాంతాలలో చదువుకుంటున్న పిల్లలు పరీక్షల సమయంలో సొంత ప్రాంతాలకు రావాలంటే ఇబ్బందిగా ఉందని పిల్లల తల్లి తండ్రులు వలసదారులు ఆందోళన చెందు తున్నారు, ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజలకు మేలు చేకూర్చేలా ఉండాలని , ఇలాంటి నిర్ణయాల వలన ప్రజలు రేషన్ కార్డు కోల్పోయే ప్రమాదం ఉందని కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఈ ప్రక్రియను నిరంతర ప్రక్రియగా చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# గ్రంథాలయం ద్వారా పఠనాశక్తిని పెంపొందించుకోవచ్చు

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు దేవదత్తం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని పౌర గ్రంథాలయంలో అధికారి ఆఫ్రిది పర్యవేక్షణలో, జన విజ్ఞాన వేదిక సహకారంతో నిర్వహిస్తున్న వేసవినోదం కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు దేవదత్తం బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకొనుటకు, గ్రంథాలయం ద్వారా విద్యార్థులు పఠనా శక్తిని,వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకొనుటకు గ్రంథాలయంలో కాలం గడిపే విధంగా వినోద కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది మంచి కార్యక్రమంగా భావించిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా పౌర గ్రంథాలయాలకు తమ రిసోర్చ్ పర్సన్స్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ విజయవంతం చేస్తూ ఉన్నదని అందులో భాగంగానే బుధవారం పోరుమామిళ్ల పౌర గ్రంథాలయంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పూర్తి సహాయ సహకారాలతో ఇక్కడ కథలు చెప్పుట, పాటలు నేర్పించుట ఆటలాడించుట, డ్రాయింగ్ నేర్పించుట,వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించుట మొదలగు అంశాల ద్వారా పిల్లలలో విజ్ఞానాన్ని పెం పొందించుటకు ప్రయత్నం జరుగుతుందని తెలియజేశారు. సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల జరిగే నష్టాల గురించి, పుస్తకం చదవడం వల్ల కలిగే లాభాల గురించి పిల్లలతో చర్చించారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి ఘట్టాల తో కూడిన విషయాలను వివరించే 'పాడుదమా స్వేచ్ఛా గీతం, ఎగరేయుదమా జాతి పతాకం'అనే పాటని పిల్లలకు నేర్పించారు.. పోరుమామిళ్ల పట్టణంలోని ప్రముఖ తెలుగు లెక్చరర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులలో కొందరు విజయం సాధిస్తున్నారు అందరూ పరాజయం పాలవుతున్నారు ఎందుకు అనే అంశం పై పిల్లలతో చర్చించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు తెలుగు సాహిత్యంలోని ఒక గీతాన్ని పాడి పిల్లలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పీర్ బాషా, ఖదీర్ బా ష, రంగనాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన సభ




పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ బుధవారం నాడు పెండ్లిమర్రి మండల అభివృద్ధి కార్యాలయంలో ఉప మండల అభివృద్ధి అధికారి జి. వెంకట శివరామిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయనకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలువురు సర్పంచులు ఆయన సేవలను కొనియాడుతూ ,,ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మాన,, వీడ్కోలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, కార్యాలయంలోని ప్రతి ఒక్కరూ నాతో సహకరించి నందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని,, పదవీ విరమణ అనేటటువంటి ప్రక్రియ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని,, కానీ దాదాపు 35 సంవత్సరాలు పనిచేసిన ప్రతి కార్యాలయంలో ప్రతి ఉద్యోగి తో సత్ సంబంధాలతో ఒకరిగా మెలుగుతూ ఉండటంవల్ల ఒక్కసారిగా పదవి విరమణతో దూరం కావటం అనేది జీర్ణించుకోలేని విషయంగా చెప్పుకోవచ్చని, అయినా మిగిలిన శేష జీవితాన్ని కుటుంబం కోసం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా గడపాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం ఏ.పీ.డి సోమశేఖర్ రెడ్డి,, యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ రాంప్రసాద్ రెడ్డి, ఎం.పీ.డీ.వో. జగన్మోహన్ రెడ్డి,, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య,, మండల పరిషత్ అధ్యక్షురాలు వరలక్ష్మి, మండల టిడి.పి. కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్, మండల టిడిపి నాయకుడు అన్నమయ్య, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డి, చీమల పెంట సర్పంచ్,, ప్రతాపరెడ్డి,, మమ్ము సిద్దు పల్లె సర్పంచి కృష్ణారెడ్డి,, పాత సంగటి పల్లి సర్పంచ్ భర్త మనోహర్ రెడ్డి, కొత్త సంగటి పల్లి సర్పంచ్ కేశవ, పలువురు పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించగా నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చినటువంటి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరి కష్ట నష్టాలను అడిగి తెలుసు కుంటూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా చర్యలు చేపడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం పలు కార్యక్రమాల్లో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొని రాజు పాలెం మండలం గోపాయపాలెంలో నూతనంగా నిర్మించిన శివాల యంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి, నాయకులు, కార్యకర్త లు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్నపరెడ్డి వారి వివాహ వేడుకల్లో విజయ్ జ్యోతి



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని నల్లగొండ పల్లి గ్రామంలో చిన్నపరెడ్డి వారి వివాహ వేడుకలలో , కాంగ్రెస్ పార్టీ జిల్లా పిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు, బంధువులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు పెద్ద సంఖ్యలో వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివాహాలు బంధువుల ఆత్మీయ కలయికకు సూచనలని, బంధువులందరూ ఇలాంటి సమయాలలోనే ఒకరి గురించి ఒకరు యోగక్షేమాల గురించి మాట్లాడుకుంటారని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డులో సోమవారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. యర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో రెండు ఉచిత శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఇప్పుడు శిక్షణ కోసం 410 మంది అప్లై చేశారు. ఈ శిక్షణ కేంద్రంలో ఉదయం 70 మంది సాయంకాలం 70 మందికి 90 రోజులు శిక్షణ ఇస్తారు. మొదటి వేడుకగా 240మందికి శిక్షణ ఇస్తాము, విడతల వారీగా ఎంతమందికైనా శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కాలంలో 80 శాతం ఆంజనేయులు హాజరు ఉన్నవారికి ఉచిత కుట్టుమిషన్ పంపిణీ చేయబడునని బీసీ కార్పొరేషన్ కుట్టుమిషన్ డిస్టిక్ ఇంచార్జ్ కోటిశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, నియోజకవర్గం శాసనసభ్యులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డిఏ కూటమి ఇంచార్జ్ చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి, యర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, మున్సిపల్ కమిషన్ శేషపాణి తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మను కలిసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య



బద్వేల్ మేజర్ న్యూస్ బిసి వెల్ఫేర్ మంత్రి కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మను ఆమె స్వగృహము నందు బుధ వారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరి టాల వెంకట సుబ్బయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని నిరుపేదలైన ఆర్యవైశ్యులు చాలామంది ఉన్నారని వారి జీవనోపాధి వ్యాపార అభివృద్ధి కొరకు మీ సహాయ సహకారాలు అందించాలని ఈ సంద ర్భంగా కోరారు అనంతరం మంత్రిని పట్టుశాలవతో పూలకుండీని ఇచ్చి సన్మానించారు.

# అక్షయ తృతీయ చందనోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అక్షయ తృతీయ సందర్భంగా పట్టణంలో బుధవారం చందనోత్స వం నిర్వహించారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయ సముదాయంలోని ఉపాలయంలో వున్న సుదర్శన యోగ నరసింహ స్వామి వారికి, శ్రీ మహా విష్ణువుల వారి మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వార్ల విగ్రహాలకు చంద నోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కృష్ణమ్మను పరామర్శించిన వైయస్ విజయమ్మ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాజీ మహిళ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ పోతిరెడ్డి కృష్ణమ్మను బుధ వారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ పరామ ర్శించారు. కృష్ణమ్మ ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. కృష్ణమ్మ త్వరగా కోలుకోవాలని ఆమె ప్రార్థన చేశారు. అనం తరం ఆమె కుటుంబ సభ్యులతో ముచ్చటిం చడం జరిగింది.

# స్పీడ్ వే ట్యూషన్‌లో వేసవి హంగామా

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు లోని స్పీడ్ వే ట్యూషన్ (సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్)ఆధ్వర్యంలో వేసవి హంగామా చదువు తో అనే కార్యక్రమం పేరుతో మే 1 నుండి 31వ తారీఖు వరకు వేసవి సెలవుల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుచున్న పిల్లలతో నిర్వహించుటకు వినోద కార్యక్రమాలను రూపొందించిందని స్పీడువే ట్యూషన్ డైరెక్టర్స్ చింతకుంట సురేంద్ర తెలియచేశారు.ఇందులో స్పోకెన్ ఇంగ్లీష్,పాటలు నేర్పించడం, సైన్స్ కథలు మరియు ఐఐటి లాంటి అనేక కార్యక్రమాలతో పిల్లల అభిరుచిని, నైపుణ్యాన్ని మెరుగుపరిచే విధంగా నిర్ణయించింది.ఈ కార్యక్రమం జమ్మలమడుగు లోని రేడియన్స్ హై స్కూల్ క్యాంపస్‌లో మధ్యాహ్నం 3గంటల నుండి 6:30 గంటల వరకు నిర్వహించబడుతుంది అని తెలియజేశారు.కావున ఇందులో చేరదలచిన వారు కింద సూచించబడిన కాంటాక్ట్ నెంబర్లు 8886898483, 9912868483ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరారు.

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ వాస్తవ్యులు బాలసాని రమణయ్య, సుబ్బమ్మల ఏకైక కుమారుడు సాయికిరణ్ వివాహ వేడుకలకు బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రవచన కర్తకు చిరు సత్కారం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలోని శ్రీ గీతా మందిరం లో బుధవారం పిసి అంజనేయులు, ఆర్‌టిడి వార్డెన్‌చే చివరి రోజు జరాసం ధునిఘట్టం పై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో భా గంగా నిర్వాహకులు కలసి ప్రవచనం కర్తను దుశాల్వాతో సత్కరించి ఘనంగా సత్కరించారు. ఘన సత్కారం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్య వాదాలు తేలియ జేయాసారు. ఈ కార్యక్రమంలో ప్రవచన కర్త ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జేఎన్‌యుఎస్‌యులో విజయకేతనం ఎగురవేసిన ఏఐఎస్‌ఏ

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కడప జిల్లా కమిటీ అభినందనలు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థుల ఎన్నికల్లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ ఏ) విద్యా ర్థి సంఘం అఖండ విజయం సాధిం చి విజయ కేతనం ఎగరవేసినందు కు సిపిఐ(ఎం ఎల్) లిబరేషన్ కడప జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భ ముగా నాయకులకు అభినందనలు తెలిపారు. కీలకమైన నాలుగు కేంద్ర ప్యానల్ పదవుల్లో మూడు ప్రధాన స్థానాల గెలిచి యూనివర్సిటీలో క్యాంపస్ లో ఎర్రజెండా ఎగరవే సిందన్నారు. అధ్యక్షుడిగా పోటీ చేసిన నితీష్ కుమార్ 1702 ఓట్లతో, జనరల్ సెక్రటరీగా పోటీ చేసిన ఫాతిమా 1520 ఓట్లతో, వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసిన మనిషా 1150 ఓట్లతో గెలుపొందినట్లు తెలిపారు. ఇది సమగ్ర విద్య హక్కుల పరిరక్షణకు, సమాజ న్యాయానికి, ప్రజాస్వామ్య విలువలకు విజయంగా ర్ణించారు. అంతేకాకుండా ఈ విజయము దేశ రాజకీయాల దృష్టిని ఆకర్షించిందని తెలిపారు

# నూతన ఎస్సైని కలిసిన ఉప మండల అధ్యక్షుడు



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలో ఇటీవల బదిలీపై వచ్చిన కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతిని బుధవారం కలసపాడు ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీలకతీతంగా పనిచేసే మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో రామ కృష్ణారెడ్డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చక్రాయపేటకు ఎంపీ

# వై.యస్. అవినాష్ రెడ్డి రాక

చక్రాయపేట, మేజర్‌న్యూస్: కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గురువారం ఉదయం 6.30 గంటలకు చక్రాయపేట మండలం లో పర్యటించనున్నట్లు మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, సచివాయ జేఏసీ కన్వీనర్ రామాంజనేయ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ముందుగా కుప్పం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి కుంబాభిషేకం మహోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనున్నారు. అనంతరం ఈ మధ్యకాలంలో టిడిపి అల్లరిమూకల దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి పార్టీ ఉపాధ్యక్షుడు రాంబాబును పరామర్శించనున్నారు. అలాగే సురభి సర్పంచ్ బయనబోయిన రవణమ్మను పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించనున్నారు .పార్టీ శ్రేణులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పర్యటనలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు.

# వీఆర్‌ఏలకు వేతనాలు పెంచాలి

### జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ డిమాండ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కడప కలెక్టరేట్ వద్ద విఆర్ఏ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వీఆర్ఏ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ గ్రామ సేవకులకు గత 11 సంవత్సరాలుగా వేతనాలు పెంచకపోవడం బాధాకరమని తెలిపారు. అంతేకాకుండా అర్హులైన వారికి అందరికీ ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అలాగే మినిమం 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలామందికి ఇండ్ల స్థలాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కనుక ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జిల్లాలో నైట్ డ్యూటీలు ఇతర డ్యూటీలు వేసి పనిచేయించుకుంటున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి నామినీల్‌గా పనిచేసిన వారిని కంటిన్యూ చేయాలన్నారు. 20 ఉన్న శాతాన్ని 70 శాతానికి ప్రమోషన్స్ లో పెంచాల న్నారు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార కోసం లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మే 20వ తేదీన పెద్ద ఎత్తున దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డి వీఆర్ఏ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర వెంకటపతి వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ,పవన్, మునయ్య పెద్ద నారాయణ, వెంకటసుబ్బయ్య తదితరులు జిల్లావ్యాప్తంగా వీఆర్ఏ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ కు వినతి పత్రం అందజేశారు వారు సానుకూలంగా జిల్లా పరిధిలోని సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే జాయింట్ మీటింగ్ పెడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఐటిఐతో ఉపాధి అవకాశాలు



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వేంపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. చదవడం ఒక ఎత్తు అయితే ఉద్యోగం సంపాదించడం మరి యొక ఎత్తు అయింది. ఒకప్పుడు చదువు అనేది అందరికీ అందుబాటులో ఉంటే నేడు అదే చదువు కొనుక్కునే పరిస్థితి వచ్చింది అని చెప్పడంలో ఎటువంటి అతి సయోక్తి లేదు. ప్రస్తుత రోజుల్లో అందరూ ఇంటర్మీడియట్ బీటెక్ చదువుల పైనే ఆసక్తి చూపుతుండడంతో అటు ఉద్యోగాలు లేక ఇటు కంపెనీలు రాక ఎంతో మంది నిరుద్యోగులుగా మిగిలిపోయి ప్రభుత్వాన్ని విమర్శించడం తోనే కాలం గడుపుకోవడము లేక కూలికి పోయి జీవనం గడపడం జరుగుతుంది.ఎందుకు ఈ విధంగా జరుగుతుందని ఆలోచన చేస్తే పదో తరగతి తర్వాత ఉద్యోగ భద్రత కోసం గానీ లేక ఉపాధి కోసం గానీ ఏమి చదివితే బాగుంటుంది అనే అవగాహన లేకపోవడమే ముఖ్యమైన కారణం. పిల్లవాడిలో ఆసక్తి మేధస్సు లేకపోయినా పక్క వారి పిల్లలు చదువుతున్నారని ఉద్దేశంతో తల్లిదండ్రులు అప్పులు చేసి వారి పిల్లలను కూడా అదే బాటలో చదివిస్తున్నారు. అయితే ప్రస్తుత సిలబస్‌లో వారు రాణించలేక ఎంతోమంది ఇంటర్ స్థాయిలోనే నిలబడి పోతున్నారు. మరి కొందరు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ రాసి సీటు సంపాదించుకొని పరీక్షలు దగ్గరికి వచ్చే కొద్ది బోల్తా పడుతున్నారు. చాలా మంది విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సులను పూర్తి చేయలేకపోతున్నారంటే వారికి సరైన పట్టు లేదని అర్థమవుతుంది. ఇక చదువుకో కలిగిన వారు ఇబ్బంది లేకుండా డిప్లమా బీటెక్ పూర్తిచేసుకుని ఉద్యోగాలు పొందుతున్నారు. కాబట్టి పిల్లవాడి మేధస్సును చదువు పైన వారికి ఉన్న ఏకాగ్రతను దృష్టిలో పెట్టుకొని చదివించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో 10 వ తరగతి పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఐటిఐ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎన్నో కంపెనీలు ఐటిఐ చదివిన అభ్యర్థులు లేక కంపెనీలను తగినంత సామర్థ్యంతో నడపలేక పోతున్నారు. ఐటిఐ చదివిన పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం, ఉపాధి ఇవ్వడం ఇప్పుడు ప్రభుత్వం చాలెంజి గా తీసుకుంది. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధమైతే బోలెడన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ఎన్నో కంపెనీలు ఐటిఐ అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్నాయంటే ఐటిఐ కున్న ప్రాధాన్యత అర్థమవుతు%శీ%ది. ఎలక్ట్రికల్. ఆటోమొబైల్. స్టీల్ రంగాలలో ఐటిఐ అభ్యర్థులకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. అయితే కొద్ది మంది తల్లిదండ్రులు మాత్రమే తమ పిల్లలను ఐటీఐ లో చేర్చడానికి ముందుకొస్తున్నారు. చదువు పూర్తి అయిన వెంటనే ఉపాధి దొరకాలంటే ఐటిఐ ఒక్కటే సరైన మార్గమని అన్నారు. జిల్లాలో కొప్పర్తి ఇండస్ట్రియల్ జోన్ అభివృద్ధికి కేంద్రం సహాయం చేస్తున్నందున రాబోవు రెండు సంవత్సరాలలో ఎన్నో పరిశ్రమలు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని నిరుద్యోగులు అందరికి ఉపాధి అవకాశాలు ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని తాసిల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ పి. రవిశంకర్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రవిశంకర్ తన పనిని నిబద్ధతగా పనిచేశాడని, అందరితో స్నేహభావంతో మెలిగి మన్నలను పొందారన్నారు. ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని,పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాక్షించారు. అనంతరం రవి శంకర్ కుటుంబ సభ్యులను దృశ్యాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి,ఆర్ ఐ షేక్షావల్లి, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.